కథ

# బాధ్యత

ముద్దంశెట్టి హనుమంతరావు

రాత్రి పదకొండు గంటలు కొట్టింది గోడగడియారం. దూరాన ఎక్కడో కుక్కలు అరుస్తున్నాయ్! ఆ గదిలో నిశ్శబ్దం రాజ్యమేలుతోంది. వసుంధర సోఫాలో చేరగిలబడింది. కానీ మెలకువగానే వుంది. కళ్ళు భారంగా వున్నట్టనించిందామెకి. భర్త వచ్చి తలుపు తడితే, వెంటనే వెళ్ళి తలుపు తీయకపోతే, ఆయన విసుక్కుంటారని ముంచుకొస్తోన్న నిద్రని బలవంతంగా దూరంగా వుంచుతోందామె. ఆ ప్రయత్నంలో మధ్యమధ్య నీళ్ళతో కళ్ళు తుడుచుకుంటోంది.

ఎంతసేపని అలా నిరీక్షిస్తుంది? వసుంధరకి విసుగు పుడుతోంది. మళ్ళీ ఓసారి గోడ గడియారంకేసి దృష్టి సారించింది. పదకొండూ ఇరవై అవుతోంది. నాటకాలు వేసే పురుష పుంగవుల భార్యలకు ఇటువంటి నిరీక్షణ, సహనం తప్పవేమో..! అనుకుంది మనసులో. నిజానికి, ఈ రెండు సుగుణాల్నీ వివాహానంతరం సొంతం చేసుకుందామె.

అంతలో తలుపు తట్టిన శబ్దం వినిపించింది వసుంధరకు. భర్తే వచ్చి వుంటారనుకొని ఆతరంగా వెళ్ళి తలుపు తెరిచింది. ఎదురుగా భర్త రాఘవరావే!

"ఇంతవరకూ మేలుకునే వున్నావా వసూ!" అన్నాడు రాఘవ లోపలికి వస్తూనే. తలుపు వేసి వచ్చింది వసుంధర. "తప్పుతుందా మరి! నిద్రపట్టేసిందనుకోండి. తలుపు తీయడంలో జాప్యం జరిగితే మీరు విసుక్కుంటారు. ఒక్కోసారి కోపగించుకున్న సందర్భాలూ లేకపోలేదు. అటువంటి అవకాశాన్ని మీకు ఎందుకివ్వడం?" ముసిముసిగా నవ్వుతూ అంది.

రాఘవ, మెల్లగా నవ్వుకున్నాడు. భార్య అన్న దాంట్లో అసత్యం లేదని అతనికి తెలుసు. "సారీ వసూ!ఈరోజు స్టేజి రిహార్సల్స్ వుండడం వల్ల మరీ ఆలస్యమైంది. నువ్వు భోజనం చేశావా?" ప్రశ్నించాడు రాఘవ.

"లేదండీ! మీరు వస్తే ఇద్దరం ఒకేసారి భోంచేయవచ్చని వేచివున్నాను", మెల్లిగా అంది వసుంధర.

'ఎన్నిసార్లు చెప్పాను వసూ నీకు! భోజనం చేయకుండా నాకోసం వేచి వుండవద్దని. కాని నీ ధోరణి నీదే. నాటకాలు వేసేవాళ్ళకి నిర్ణీత సమయాల్లో భోజనం చేయడం సాధారణంగా వీలుకాదు. ఇంకెప్పుడూ నాకోసం ఇలా ఎదురు చూడకు. వెళ్ళి వడ్డించు. ఇప్పుడే వస్తాను!" అంటూ తువాలు తీసుకుని బాత్రూమ్‌కేసి నడిచాడు రాఘవ.

వసుంధర వంటగదికేసి నడిచింది.

** ** ** **

రాఘవ మంచి నటుడు. స్ఫురద్రూపి. మొదట్నించీ అతనికి నాటకాలంటే మక్కువ ఎక్కువ. ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా నాటక కళఫట్ల మక్కువని మరుగున పడేయక వేషాలు వేస్తూ సొంతంగా ఓ నాటక సంస్థ స్థాపించాడు.

చెప్పుకోవాలంటే రాఘవలో ఒక ప్రత్యేకత వుంది. ఏదో వేషం వేశామనికాకుండా వేసిన పాత్రకు, న్యాయం చేయాలన్న తపనతో అహర్నిశలూ కృషి చేసి ఆ పాత్రలో జీవించేవాడు. అందుకే అతడిని చాలామంది 'సహజనటుడు' అనేవారు. ఏదో ఒకరకం పాత్రలకే పరిమితం కాకుండా ఎన్నో తరహా పాత్రల్ని పోషించి శహభాష్ అనిపించుకున్నడతడు. అతని ఇంట్లో అద్దాల బీరువాలో వున్న బహుమతులే అందుకు తార్కాణం.

** ** ** **


రాఘవకి వసుంధరతో వివాహమయింది. పెళ్ళయిన కొత్తలో భర్త రాత్రిపూట అప్పుడప్పుడూ ఆలస్యంగా ఇంటికి రావడం పట్ల ఆమెలో ఒక విధమైన నిస్పృహ చోటుచేసుకోవడం వాస్తవమే అయినా భర్త సంజాయిషీ ఆమెని తృప్తిపరిచేది.

"వసుంధరా! నేను నాటకాలు వేస్తూ వుంటానని మీవాళ్ళతో మన వివాహానికి ముందే చెప్పాను. నీతో కూడా ఆ విషయాన్ని చెప్పమన్నాను. నీతో చెప్పారో లేదో నాకు తెలియదు కాని ఈ నిజాన్ని నేను దాచిపెట్టలేదు. నాటకరంగమంటే నాకు ఎంతో అభిమానం. అలాగని నాటకరంగాన్ని ఆలంబనగా చేసుకుని సినిమా రంగానికి నిచ్చెన వేయాలన్న తహతహ నాకు లేదు. కేవలం నాటకరంగమంటేనే నాకు ప్రాణం. నిజాయితీగా నాటకరంగానికి సేవ చేయాలన్నదే నా ధ్యేయం. నా ఈ లక్ష్యసాధనలో నీకు కొన్ని ఇబ్బందులు ఎదురవ్వడం తప్పనిసరి! వాటిని నీవు సహృదయంతో అర్థం చేసుకొని అధిగమించాలని నా ఆకాంక్ష!" అంటూ ఓరోజు భార్యని సమాధానపర్చాడు రాఘవ.

ఆరోజే భర్తని అర్థం చేసుకుంది వసుంధర. అప్పట్నించీ ఆమెలోని సహనం ద్విగుణీకృతమయింది. భర్త లక్ష్యసాధనలో తాను చేతనైనంత సహకారాన్ని అందించాలనుకుంది. నిజానికి భార్య సహకారం లేనిదే ఏ కళాకారుడూ, ముఖ్యంగా ఏ నటుడూ ముందంజ వేయలేడన్నది జగమెరిగిన సత్యం. ఈ సత్యాన్ని చాలామంది నటులు



పరిందా, 1942 ఎ లవ్‌స్టోరీ లాంటి హిట్ చిత్రాలు తీసిన విధు వినోద్ చోప్రా తన కొత్త సినిమా 'కరీబ్'లో బాబీడియోల్ సరసన నేహ అనే అమ్మాయిని పరిచయం చేస్తున్నాడు. సినిమా రంగానికి కొత్త అయిన నేహని ఇక్కడి వాతావర్ణం ఎలా ఉందని అడిగితే, ప్రస్తుతానికి తనకి సంబంధం ఉన్న ముగ్గురు నల్గురితో ఎలాంటి ఇబ్బందీ లేదంది. 'రంగీలా' సినిమాలో ఊర్మిళ వేసుకున్న మాదిరి కాస్ట్యూమ్స్ వేసుకోవడానికి అభ్యంతరం ఏమైనా ఉందా? అంటే, అలాంటివి వేసుకోవడానికి ఎలాంటి అభ్యంతరాలు లేవు గాని, దానికి తగ్గ ఫలితం ఉండాలి మరి. నేనింకా అనుభవంలేని దానిని కదా! అంటూ నర్మగర్భంగా చెప్పింది.



గుర్తించినట్టుగానే రాఘవ కూడా గుర్తించాడు.

** ** ** ** **

రాఘవ భోంచేస్తున్నాడు. వసుంధర అతనికి వడ్డిస్తోంది.

"నువ్వూ భోంచేయి వసూ.." అన్నాడు రాఘవ.

"ఈ అర్ధరాత్రి వేళ ఏం భోజనమండీ! ఆకలి చచ్చిపోయింది" అంది వసుంధర.

భార్య చెప్పింది నిజమే అయినా రాఘవ మరోలా భావించాడు. తను ఆలస్యంగా వచ్చాడన్న కోపంతో అలా అందేమో అనుకున్నాడు.

'నామీద కోపంతో, నువ్వు భోంచేయడం మానేస్తున్నావు కదూ వసూ? అలాగైతే నేనూ ఎంగిలిపడను" అంటూ చప్పన గ్లాసు పట్టుకుని తింటున్న పళ్ళెంలో చేయి కడుక్కోబోయాడు రాఘవ.

వసుంధర గతుక్కుమంది. భర్త తనని తప్పుగా అర్థం చేసుకున్నాడనుకొని మెరుపువేగంతో అతని చేయి పట్టుకుంది.

"మీరు భోజనం మానేయటమేమిటండీ? మీమీద నాకు కోపం ఏమిటి? రిహార్సల్స్ వుంటే నాకు తెలిసిందే కదండీ! నేనెందుకు కోపం తెచ్చుకుంటాను! కేవలం నాకు ఆకలిగా లేకనే నేను భోంచేయలేదు. సరేలెండి! నేనూ భోంచేస్తాను. మీరు కానివ్వండి" అంటూ తనూ పళ్ళెంలో వడ్డించుకుంది.

రాఘవ మెల్లగా నవ్వేడు. "ఆ! అదీ! అలా దారికి రావోయ్!" నవ్వుతూ భోంచేయనారంభించాడు రాఘవ.

భార్యాభర్తలిద్దరూ భోజనం ముగించి చేతులు కడుక్కున్నారు. రాఘవ చేయి తుడుచుకుంటూ పడక గదిలోకి నడిచాడు.

మరి కాసేపటికి వంటగది సర్దుకుని వసుంధర భర్త వున్న గదిలోకి వచ్చింది.

నిద్రపోతోన్న చంటాడు దగ్గుతున్నాడు.

"చూశారా! చంటాడు ఎలా దగ్గుతున్నాడో! వాణ్ణి డాక్టరు దగ్గరికి తీసుకెళ్ళి చూపించాలని అనుకున్నామే కాని నాటకాల్లో పడి ఆ ధ్యాసే లేకపోయింది మీకు" అంది వసుంధర చంటాడికేసి చూస్తూ.

"నాలుగు రోజులు ఆగు వసూ! మా నాటక ప్రదర్శన అయిపోతే, తీరికే కదా! అప్పుడు తీసుకు వెళ్దాం.

"అప్పుడు ఇంకొక నాటక పోటీలంటారు.."

"లేదు వసూ.. ఇప్పుడేం పోటీలు లేవు. నా మాట నమ్ము. నాటక ప్రదర్శన అయిన తర్వాత

వాణ్ణి డాక్టరు దగ్గరికి తీసుకువెడదాం", భార్యని సమాధానపర్చాడు రాఘవ.

"సరే! అలాగే కానివ్వండి. చాలా వేళయింది పడుకోండి" అంటూ లైటు ఆర్పేసి మంచంమీద ఒరిగింది వసుంధర.

** ** ** **

ఆరోజు ఆదివారం.

ఆరోజే రాఘవ నాటక ప్రదర్శన. ఉదయం నుంచీ హాలుకి వెళ్ళి ఏర్పాట్లన్నీ చూసుకుంటున్నాడు రాఘవ.

అదేరోజు చంటాడికి జలుబు, జ్వరంగా కూడా వచ్చింది. వసుంధర కంగారు పడింది. చంటాడిని డాక్టరు దగ్గరికి తీసుకెళ్ళాలంటే భర్త మధ్యాహ్నం భోజనానికి కూడా రాలేదు. అతనికోసం ఎదురు చూస్తోందామె.

మధ్యాహ్నం మూడు గంటలకి ఇంటికి వచ్చాడు రాఘవ.

"వడ్డించమంటారా?" అంది వసుంధర.

"హోటల్లో భోంచేసి వచ్చాను వసూ." అంటూ ఆదరాబాధరగా చిన్నసూట్‌కేసులో బట్టలు పెట్టుకున్నాడు రాఘవ.

"వసూ మరి నేను వెళ్లొస్తాను. వేళవుతోంది" అన్నాడు ఆత్రంగానే.

వసుంధర ఏమీ మాట్లాడకపోయినా అతనికి ఎదురుగా నిల్చుంది. ఆమె కళ్ళ నుంచి అశ్రువులు చెక్కిళ్ళ మీదికి జాలువారినై.

ఆశ్చర్యపోయాడు రాఘవ. "అదేమిటి వసూ! ఆ కన్నీరేవిటీ?" ప్రశ్నించాడు.

"చంటాడికి ఒళ్ళు కాలిపోతుందండీ, పొద్దుట్నించీ జ్వరం. డాక్టరు దగ్గరికి తీసుకెళ్ళాలి" అంది రుద్ధ స్వరంతో.

రాఘవ ఆతృతగా లోపలికి వెళ్ళి కొడుకు నుదుటిపై చేయి వేశాడు. నిజమే! ఒళ్ళు కాలిపోతోంది. ఏం చేయడమో తోచలేదు అతనికి.

"డాక్టరు దగ్గరికి తీసుకెళ్ళు వసూ! జాప్యం చేయకు" అంటూ జేబులోంచి ఏభై రూపాయల నోటు తీసి ఇచ్చాడు.

"మీరూ వస్తే బావుంటుంది కదండీ" అంది.

"ప్రస్తుతం నా పరిస్థితి నీకు తెలుసు కదా వసూ! అరున్నరకల్లా మేం నాటకం ప్రారంభించాలి. ఇప్పుడు నేను వెడితే కాని ఆ సమయానికి తెర ఎత్తలేం. అంచేత నేను రాలేను. నీవు తీసుకెళ్ళు వసూ ప్లీజ్!" అన్నాడు బాధపడుతూనే.

వసుంధర మనసు చివుక్కుమంది. "నాటకం కోసం కన్నకొడుకు అనారోగ్య పరిస్థితిని పట్టించుకోవడం మానేస్తారా?" కంట తడి పెట్టుకుందామె.

రాఘవ ఒక నిట్టూర్పు విడిచాడు. "పొరబడుతున్నావు వసూ! నీవు నన్ను అర్ధం చేసుకున్నావనుకున్నాను. కాని పూర్తిగా అర్ధం చేసుకోలేదన్నమాట. చంటాడి పట్ల నాకు అభిమానం, ఆప్యాయత లేవనుకుంటున్నావా? కాకపోతే ప్రస్తుత పరిస్థితిలో వాణ్ణి డాక్టరు దగ్గరికి తీసుకువెళ్ళలేకపోతున్నాను. అంతే కదా! వాణ్ణి డాక్టరు దగ్గరికి తీసుకువెళ్ళడానికి నువ్వున్నావు. కాని నేను నాటకంలో వేయబోయే పాత్ర పోషణకి మరొకరు లేరు వసూ. దాంతో నాటక ప్రదర్శనే రద్దు కావొచ్చు. నా ఒక్కడివల్ల ఎంతో మంది నిరాశకు గురవుతారు. అది నా లక్ష్యానికే విరుద్ధం. విఘాతం. ఆలోచించు వసూ! ఈ పరిస్థితిలో నేను డాక్టరు దగ్గరికి రాగలనా! నాటకంలో వేషం వేయడం నా కర్తవ్యం. నా కర్తవ్య నిర్వహణ నుంచి నేను తప్పించుకోలేను వసూ! నన్ను అర్ధం చేసుకో!" అన్నాడు రాఘవ. అతని గొంతు బొంగురుపోయింది.

వసుంధర భారంగా నిశ్వాసం వదిలింది. "అయితే చంటాడిని డాక్టరు దగ్గరికి తీసుకెళ్ళడం మీ కర్తవ్యం కాదంటారా' ' కాస్త ఘాటుగా, సూటిగా ప్రశ్నించింది.

"కాదని నేను అనడం లేదు వసూ! అయితే నా బాధ్యతని, కర్తవ్యాన్ని పంచుకోవడానికి నీవున్నావు కాని, నాటకం నా బాధ్యతని, నా కర్తవ్యాన్ని పంచుకోడానికి మరోవారు లేరు. నా కర్తవ్య నిర్వహణని అలక్ష్యం చెయ్యడమంటే, నాటకరంగానికి నేను ద్రోహం చేసినట్టే" అన్నాడు బాధగా.

వసుంధర, భర్త అనుభవిస్తున్న ఆవేదన అప్పుడు అర్థం చేసుకుంది. ఆయన నిజాయితీ అవగాహన చేసుకుంది. భర్తపట్ల గౌరవం వం ఇనుమడించి తనంత తానే సమాధానపడింది. కళ్లొత్తుకుంది.

"క్షమించండి...తొందరపడి ఏదో అనేశాను. మీ పరిస్థితి అర్థం చేసుకున్నాను. మీరు వెళ్ళండి. చంటోడిని నేనే తీసుకువెళ్తానండి అంది వసుంధర.

రాఘవ మొహం వికసించింది. "నాకు తెలుసు వసూ, నువ్వు అంటావని. నీలాంటి భార్యను పొందినందుకు గర్విస్తున్నాను. వస్తా మరి..! అంటూ బయల్దేరాడు.

"శుభం వెళ్లిరండి.." సన్నగా నవ్వుతూనే అంది వసుంధర.

రాఘవ వుత్సాహంగా నిష్క్రమించాడు.

## ఒళ్లు దాచుకోనంటున్న ముద్దుగుమ్మ

రోజురోజుకు కొత్తకొత్త అందాలు దిగుమతి అయిపోతున్న సినిమా పరిశ్రమలో మడికట్టుకు కూర్చుందామంటే ఎలా కుదురుతుంది. పోటీని తట్టుకోవాలంటే ఏవో జిమ్మిక్కులు చెయ్యవల్సిందే. చేసినవి తక్కువైనా అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్న సాక్షి శివానంద్ అనే ఈ ముద్దుగుమ్మ ఏమంటుందో చూడండి. నిర్మాత, దర్శకుల అభిరుచికి తగినట్లుగా ఒళ్లుదాచుకోకుండా కష్టపడి పైకి రావాలనుకుంటున్నాను. ఈ విషయం ఇప్పటివరకు నేను పనిచేసిన దర్శక, నిర్మాతలకు తెలుసు. అందరికీ తెలియాలనే ఇలా పత్రికాముఖంగా...



## కొత్తఅందాల రోజా

సినిమా పరిశ్రమలో అటు గ్లామర్ పాత్రలను, ఇటు పెర్‌ఫార్మెన్స్ పాత్రలను అవలీలగా దంచిపారేయగల సత్తావున్న అతి తక్కువ మంది హీరోయిన్స్‌లో రోజాకూడా వుంటుంది. ఈమధ్య సెలెక్టివ్‌గా తక్కువ సినిమాలు చేయడానికి. కారణమడిగితే ప్రేక్షకులకు కావల్సినవన్ని అందించాలి కాబట్టి దానికి తగిన విధంగా గ్లామర్‌ని పెంచుకుంటున్నానని చెప్పింది. అవేంటో చెప్పమంటే, అమ్మో ఇలా పబ్లిగ్గా చెప్పేస్తే ఇంకేమైనా వుందా! అంటూ తనదైన స్టైల్‌లో గమ్మత్తుగా నవ్వింది.

